జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

శుక్రవారం 28,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 10

## రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పథకాన్ని పునరుద్ధరించాలి : ఎంపి వద్దిరాజు రవిచంద్ర

**గార్ల, మార్చి, 27(ప్రజాజ్యోతి):**



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్టులలో చాలా వరకు తక్కువ,మధ్య తరగతి ఆదాయ వర్గాలకు చెందిన వారేనని,తమ విధి నిర్వహణలో భాగంగా ప్రతినిత్యం రైళ్లలో ప్రయాణాలు చేస్తుంటారన్నారు.ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో గురువారం మాట్లాడుతూ,కోవిడ్ కారణంగా ఎత్తేసిన రాయితీ పథకాన్ని తిరిగి ప్రవేశపెడుతూ వారిపై ఆర్థిక భారం పడకుండా సాయం చేయాల్సిందిగా రైల్వే మంత్రిత్వ శాఖను కోరారు.రైలు ప్రయాణాల సందర్భంగా గతంలో మాదిరిగా 50% రాయితీని పునరుద్ధరించాల్సిందిగా పాత్రికేయులు,వారి సంఘాలు మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తుండడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా సమాజానికి తమ విలువైన సేవలందిస్తున్న జర్నలిస్టులకు రైల్వే టిక్కెట్లలో 50% రాయితీ కల్పించడమనేది సమంజసం,సముచితమని ఎంపీ రవిచంద్ర చెప్పారు

# రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేస్తాం..

### రాష్ట్ర సాగునీటి పారుదల పౌరసరాపరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి, 27(ప్రజాజ్యోతి):** గత పదేళ్ల నుంచి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం గురువారం రోజున దేవన్నపేట శివారులోని దేవాదుల పంపింగ్ స్టేషన్ పేజ్ -3 ప్యాకేజ్ 3 లో భాగంగా ఏర్పాటుచేసిన నూతన మోటార్ల ద్వారా నీటి విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుండి నేరుగా దేవన్నపేట టోల్ గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్టేషన్ ఘన్ పూర్, వర్ధన్నపేట, పాలకుర్తి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి చేరుకోగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సాగునీటి పారుదల శాఖ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుంచి దేవన్నపేట శివారులోని దేవాదుల పంపింగ్ స్టేషన్ కు మంత్రులు చేరుకొని సొరంగం తో పాటు మోటార్ యూనిట్లను మంత్రులు పరిశీలించారు. దేవాదుల నీటి పంపింగ్ ను స్విచ్ ఆన్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అక్కడే ఉన్న సాగునీటిపారుదల శాఖ అధికారులు, ఆస్ట్రియాకు చెందిన ఇంజనీర్ల బృందంతో మంత్రులు సమావేశమై నీటి పంపింగ్ సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుండి ధర్మసాగర్ రిజర్వాయర్ కు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కే ఆర్. నాగరాజు , యశస్విని రెడ్డిలతో చేరుకున్నారు. దేవాదుల పైపు ద్వారా రిజర్వాయర్ లోకి వస్తున్న నీటి ప్రవాహాన్ని ...వివరాలు 2లో..

# పునరుత్పాదక శక్తి వనరుల వినియోగంతో పచ్చని భవిష్యత్తుకు మార్గం సుగమం

### మైక్రో -గ్రిడ్ సౌర ప్రాజెక్టు ప్రారంభం : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ స్టాఫ్ రిపోర్టర్, మార్చి, 27(ప్రజాజ్యోతి):**

పునరుత్పాదక శక్తి వనరుల వినియోగంతో పచ్చని భవిష్యత్తుకు మార్గం సుగమం అవుతుందని, ప్రజల జీవన నాణ్యత మెరుగుపడుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. గురువారం జనగామ మండలంలోని ఓబుల్ కేశ్వాపూర్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో యూత్ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ సంస్థ ఆధ్వర్యంలో మైక్రో – గ్రిడ్ సౌర ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా పాఠశాల విద్యార్థులు స్వాగత నృత్యంతో ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూత్ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ సంస్థ సహకారంతో సేల్స్ ఫోర్స్ సాఫ్ట్ వేర్ కంపెనీ చేయూతతో రూ. కోటి అరవై లక్షలతో... 2లో..

# రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య..




**హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి, 27(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గ సమావేశం గురువారం రెడ్ క్రాస్ భవనంలో జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు పి. ప్రావీణ్య సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి తో కలిసి నిర్వహించారు.ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ గారిని రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు పూల మొక్క అందించి సత్కరించారు. అనంతరం కలెక్టర్ రెడ్ క్రాస్ ఆవరణలో నిర్మాణంలో ఉన్న అదనపు భవనాన్ని పరిశీలించి, రెడ్ క్రాస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ఆదాయం, వ్యయాలను సమీక్షించి, పాలకవర్గ సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంలో కలెక్టర్ మాట్లాడుతూ. రక్తదాన కార్యక్రమమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ పాలకవర్గం అభినందనీయమైన సేవలు అందిస్తున్నదని ప్రశంసించారు. రెడ్ క్రాస్ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని తెలిపారు.రెడ్ క్రాస్ పాలకవర్గం కలెక్టర్ గారిని శాలువా, షీల్డ్ తో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు పెద్ది వెంకట నారాయణ గౌడ్ (వైస్ చైర్మన్), బొమ్మినేని పాపిరెడ్డి (కోశాధికారి), ఈ. వి. శ్రీనివాస్ రావు (రాష్ట్ర పాలకవర్గ సభ్యులు), పుల్లూరు వేణు గోపాల్, డా. ఎం. శేషుమాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డా. కె. సుధాకర్ రెడ్డి, డా. హెచ్. సంధ్యారాణి, చెన్నమనేని జయశ్రీ, బిళ్ళ రమణ రెడ్డి, బాశెట్టి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ప్రాణాన్ని కాపాడిన కానిస్టేబుల్ సాంబయ్య

### అభినందించిన ఎస్సై



**నెక్కొండ మార్చి, 27(ప్రజాజ్యోతి):** కేసముద్రం మండలం కోమటిపల్లి తండాకు చెందిన బానోతు రమేష్ అనే వ్యక్తి గురువారం కుటుంబ సమస్యలతో వారి కుటుంబంతో గొడవపడి కేసముద్రం నుండి నెక్కొండ కు వచ్చి ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా ఉన్నరైల్వే ట్రాక్ మీద సూసైడ్ చేసుకోబోతుండగా చుట్టుపక్కల చూసిన వాళ్లు డయల్ హండ్రెడ్ కు కాల్ చేయగానే డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ సాంబయ్య, హెూంగార్డ్ వెంటనే స్పందించి ఆ వ్యక్తిని కాపాడారు అనంతరం పోలీస్ స్టేషన్ తీసుకువెళ్లి అతని పూర్తి వివరాలు తెలుసుకొని కౌన్సిలింగ్ ఇచ్చి అతని తల్లి అయిన బానోత్ కమలమ్మ తండ్రి బానోతు భీమా భార్యా సునీత కుటుంబ సభ్యులకు అతనిని అప్పగించారు వెంటనే స్పందించి ఒక ప్రాణాన్ని కాపాడిన కానిస్టేబుల్ సాంబయ్యను హెూంగార్డ్ ను ఎస్సై తో పాటు పలువురు అభినందించారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోర్ బోలి భాషను అధికార భాషగా గుర్తించి భారత రాజ్యాంగం 8వ షెడ్యూల్ లో చేర్చాలని అసెంబ్లీ తీర్మానం చేయడాన్ని తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్

**- ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ నాయక్,ఫౌండర్,తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ టీజీటీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు**

**గార్ల, మార్చి, 27(ప్రజాజ్యోతి):**



27 న జరిగిన అసెంబ్లీ సమావేశంలో ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన 15 కోట్ల బంజారాలు మాట్లాడే భాషా గోర్ బోలి భాషాను అధికార భాషగా గుర్తించి భారత రాజ్యాంగం 8 వ షెడ్యూల్ లో చేర్చాలని జూపల్లి కృష్ణరావు గారు అసెంబ్లీ తీర్మానం ప్రవేశపెట్టారు.గౌరవ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు ఆమోదించడాన్ని 15 కోట్ల బంజారా సమాజం పక్షాన,తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ (టీచర్ యూనియన్) పక్షాన ప్రజా ప్రభుత్వానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి,మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారికి ,గౌరవ అసెంబ్లిస్పీకర్ గడ్డం ప్రసాద్ గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిన ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,ఫౌండర్,తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ టీజీటిటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు.

## టీఆర్పీఎస్ మండల కార్యవర్గం ఎన్నిక,




**శాయంపేట మార్చి 27 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం(టీఆర్పీఎస్ ) మండల కార్యవర్గాన్ని గురువారం మండల కేంద్రం లోని చేనేత సహకార సొసైటీ లో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సామల మధుసూదన్ ఇటీవల ఎన్నిక కాగా, గౌరవ అధ్యక్షులుగా వావిలాల వేణుగోపాల్ ప్రసాద్, కందగట్ల ప్రకాష్, ఉపాధ్యక్షులుగా బాసని చంద్రమౌళి, గుర్రం అశోక్, ప్రధాన కార్యదర్శి సామల రవీందర్, కోశాధికారిగా రంగు శ్రీధర్, సహాయ కార్యదర్శులు బడుగు రవీందర్, బాసని సదాశివుడు, కార్యనిర్వాహకులు బాసని నాగభూషణం, సోషల్ మీడియా ఇంచార్జిలు బడుగు అశోక్, దాసి శ్రావణ్ కుమార్, ముఖ్య సలహాదారులు పల్నాటి జలేందర్, బాసని లక్ష్మీ నారాయణ, బూర ఈశ్వరయ్య, సామల మల్లయ్య, బాసని కుమారస్వామిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు రాష్ట్ర నాయకుడు బాసని చంద్ర ప్రకాష్ వెల్లడించారు. ఈ సందర్భంగా చంద్రప్రకాష్తో పాటు పలువురు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపి, గ్రామాలలో సంఘ సభ్యత్వాలు చేయించాలని సభ్యత్వ పుస్తకాలను గ్రామ కమిటీలకు అందజేశారు. పద్మశాలి సంఘం సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు.

# రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం..







మంత్రులు,ఎమ్మెల్యేలు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు పూజలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టును అన్ని రకాలుగా పూర్తి చేస్తామని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు మాట ఇస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించి అన్ని ఫేజ్ లు,అన్ని లింకులు, అన్ని మోటార్లు, అన్ని పంపులను పూర్తి చేస్తామన్నారు. ఒక పంపును ఆన్ చేసి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగలుగుతున్నామని అన్నారు. మరో రెండు పంపులను 15 రోజుల్లోగా ఆన్ చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా రాజవరంలోని పంపింగ్ పనులను పూర్తి చేస్తామన్నారు. గత పదేళ్లుగా పెండింగ్ లో ఉన్న దేవాదుల, ఉమ్మడి నల్గొండలోని ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేస్తామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించే విధంగా సాగునీటి ప్రణాళిక రూపకల్పనతో తమ ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు దేవాదుల ప్రాజెక్టు మోటార్ పంపులు ద్వారా నీటి విడుదల కార్యక్రమానికి రావడం జరిగిందన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గడచిన15 నెలలలో రైతుల పట్ల ఇందిరమ్మ ప్రభుత్వం ప్రేమ,అభిమానం ఎలా ఉందో ప్రత్యక్షంగా అనేక సందర్భాలలో మీరు గమనిస్తున్నారు అని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఇచ్చిన ప్రతి హామీని ఇందిరమ్మ ప్రభుత్వం శ్రద్ధతో నెరవేరుస్తుందన్నారు. ఆనాడు దేవాదుల ప్రాజెక్టును ప్రారంభించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. దేవాదుల మూడో దశకు సంబంధించి ప్రారంభించాలనుకున్నమని, కొన్ని సాంకేతిక కారణాలవల్ల ఆలస్యం అయిందన్నారు. కొన్ని అనివార్య కారణాల వలన కొంత ఆలస్యమైనప్పటికీ రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ శాఖ అధికారులతో పనులను పూర్తి చేయించే విధంగా టెక్నికల్ ఇబ్బందులు వచ్చిన వాటన్నింటినీ అధిగమించి ఈరోజు విజయవంతంగా నీటి పంపింగ్ ను చేసినట్లు పేర్కొన్నారు. సుమారు 600 క్యూసెక్కుల నీటిని విడుదలవుతుందన్నారు రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాలను ఇందిరమ్మ ప్రభుత్వం మరింత సస్యశ్యామలం చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజలూ, ముఖ్యంగా రైతుల పక్షపాతి అయిన ఇందిరమ్మ ప్రభుత్వంలో రాబోయే రోజుల్లో మరింత మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ దేవాదుల మూడో పేజ్ పంప్ హౌస్ మోటార్ల ద్వారా రబీ సీజన్లో పంటలను కాపాడా లనే ఉద్దేశంతో కాంట్రాక్టర్లు, ఇంజనీర్లను సాగునీటిపారుదల శాఖ మంత్రి ఆదేశించి పనులన్నీ పూర్తి చేయగా మోటార్ ను ఆన్ చేయడం జరిగిందన్నారు. రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేక చొరవ తీసుకున్న సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఉమ్మడి జిల్లా ప్రజలు, రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సాగునీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు. 46

# పునరుత్పాదక శక్తి వనరుల వినియోగంతో పచ్చని భవిష్యత్తుకు మార్గం సుగమం

**(మొదటీ పేజీ తరువాయి)**

గత సంవత్సరం కూడా నర్మెట్ట మండలంలోని ఎర్రగొల్లపహాడ్ గ్రామంలో ఈ ప్రాజెక్టును ప్రారంభించారని, రెండో ప్రాజెక్టు కింద ఇక్కడ నెలకొల్పారని అన్నారు. ఇదే విధంగా మరిన్ని గ్రామాలను దత్తత తీసుకొని, సౌర ప్రాజెక్టును చేపడుతూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాలని కోరారు. అలాగే నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద గృహాలకు కనెక్షన్ తీసుకోవచ్చని, బ్యాంకు రుణ సదుపాయం ఉందని, రాయితీ కూడా వీటికి లభిస్తుందని, గ్రామాల్లో, పాఠశాలలో, పొలాల వద్ద కూడా ఈ సౌర ప్లాంట్ లను ఏర్పాటు చేసుకోవచ్చని, అందుకోసం ఈ పీఎం సూర్య ఘర్ వెబ్ సైట్ లో రిజిస్టర్ చేసుకోవాలని, ఈ పథకం పట్ల మరింత అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులు రూపొందించిన సౌర శక్తి ప్రాజెక్టు నమూనాను కలెక్టర్ వీక్షించి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అంతకుముందు యూత్ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ సంస్థ సహకారంతో సేల్స్ ఫోర్స్ సాఫ్ట్ వేర్ కంపెనీ చేయూతతో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్, పాఠశాల హెడ్ మిస్ట్రెస్ వీరాంజని, యూత్ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ సంస్థ సభ్యులు శైలేష్, సాయి, రాజు, చంద్రశేఖర్, సేల్స్ ఫోర్స్ సాఫ్ట్ వేర్ కంపెనీ సభ్యులు సంకేత్, కిరణ్, గ్రామ ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# మామను కొట్టిన కోడలుకు 3 సంవత్సరాల జైలు శిక్ష

**శాయంపేట మార్చి, 27(ప్రజాజ్యోతి):** భూమి విషయంలో వృద్ధప్యంలో ఉన్న మామను కొట్టిన కోడలుకు మూడు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష మరియు 5000 వేల రూపాయల జరమాన విధించడమైనదని ఎస్సై పరమేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గంగిరెనిగూడెం గ్రామానికి చెందిన పోతు లత ఆమె భూమి విషయం లో 2019 సంవత్సరంలో అదే గ్రామానికి చెందిన తన మామ పోతు రాములుతో గొడవపడి అతన్ని గూనపెంకతో కొట్టగా రాములు పోలీస్ స్టేషన్లో పోతు లత పై ఫిర్యాదు చేయగా పోలీస్ లు విచారణ జరిపి కేసు నమోదు చేసి ఛార్జ్ షీట్ ఫైల్ చేసి పరకాల కోర్ట్ కి పంపిచారు. గురువారం పరకాల మేజిస్ట్రేట్ సాక్షాలను విచారించిన అనంతరం మేజిస్ట్రేట్ లింగం శాలిని సదరు పోతు లత కు 3 సంవత్సరాలు సాధారణ కారాగారా శిక్ష మరియు 5000 వేల రూపాయలు జరిమానా విధించారు. ఇట్టి కేసులో సాక్షులను విచారించడంలో ఏపీపీ రుధిర కర్రు మేడం సాక్షులను సక్రమంగా కోర్టులో ప్రవేశపెట్టి నిందితురాలికి శిక్ష పడేలా కోర్టు విధులు సక్రమంగా నిర్వర్తించిన కోర్ట్ కానిస్టేబుల్ రతీష్ ని పరకాల ఏసీపీ సతీష్ బాబు, సీఐ రంజిత్ రావు, ఎస్సై పరమేష్ అభినందించారు.

## హేమాచలుని హుండీ ఆదాయం రూ:6,67,933/-

- ఆలయ కార్యనిర్వాణాధికారి ఎస్.సత్యనారాయణ



**మంగపేట మార్చి, 27(ప్రజాజ్యోతి):**
మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానానికి సంబందించిన తేదీ: 04-01-2025 నుండి 26-03-2025 వరకు 82రోజులు భక్తులు సమర్పించిన కానుకల మొక్కుబడి హుండిలను గురువారం పరకాల డివిజన్ ఇన్స్ స్పెక్టర్ ఎన్.కవిత, ఆలయ కార్యనిర్వాణాధికారి ఎస్.సత్యనారాయణ అధ్యర్యంలో లెక్కించగా రూ:6,67, 933/- ఆరు లక్షల ఆరవై ఏడువేల తోమ్మిది వందల మూప్పై మూడు రూపాయల ఆదాయం లభించినట్లు ఆలయ కార్య నిర్వాణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది, మణుగూరు కొత్తగూడెం శ్రీవారి సేవ బృందం తదితరులు ,పాల్గొన్నారు.

## ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**గణపురం మార్చి, 27(ప్రజాజ్యోతి):**
గణపురం మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్లో గురువారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే, ఓపెన్ హౌస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నర్సరీ ఎల్ కేజీ యూకేజీ విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ ప్రోగ్రాం అకాడమీ లో బోధించిన పాఠ్యాంశాలు చార్ట్స్ డెమో ప్రదర్శనలు వివిధ కృత్యాలు రైమ్స్ తల్లిదండ్రులు వారి పిల్లలు స్వయంగా చాట్ లోని ప్రయోజనాలు అడిగి తెలుసుకున్నారు విద్యా విధానంలో విద్యార్థులకు టీచర్స్ ట్రైనింగ్ పిల్లల విద్యా కౌశలాలు మెరుగుపరచడానికి ప్రైమరీ టీచర్స్ తల్లిదండ్రుల సమక్షంలో అడిగి తెలుసుకున్నారు తల్లిదండ్రులు పిల్లలమెరుగైన విద్యాభ్యాసం చాలా బాగున్నాయని ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. ప్రైమరీ టీచర్ సహాయంతో యజమాన్యం కార్యక్రమం నిర్వహించారు విద్యార్థులకు ఎల్ కేజి యూకేజీ కిన్డర్ గార్డెన్ విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు అనంతరం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం తద్వారా విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు డిగ్రీలు మెడల్స్ ప్రధానం చేశారు పాఠశాల ప్రీపెయిడ్ టీచర్స్ పేరెంట్స్ ని సాధారణంగా ఆహ్వానించారు పాఠశాల ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ సార్ మాట్లాడుతూ పిల్లలకు మొబైల్ ఫోన్ ఇవ్వడం వల్ల మానసికంగా శారీరకంగా కృంగిపోయి వ్యాధులు వస్తున్నాయని వాటినీ తల్లిదండ్రులు పిల్లలకు దూరంగా ఉంచాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ల్యాదల్ల యాదగిరి గౌడ్ , పబ్బ శంకర్ గౌడ్ సుంకరి జగన్ రెడ్డి ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ఐనవోలు మార్చి, 27(ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా అయినవోలు మండలం ఏకశిలా స్కూల్ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి క్రింద పడి చనిపోయి ఉన్నాడని సమాచారం. గురువారం 27. 3 .2025 రోజున ఉదయం 6 గంటల సమయంలో ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి పున్నెల గ్రామ శివారులోని ఏకశిలా టెక్నో స్కూల్ ఎదురుగా 10 మీటర్ల దూరంలో క్రిందపడి ఉండి చనిపోయి ఉన్నాడు. కావున ఫోటోలో ఉన్న వ్యక్తి వివరాలు ఎవరికైనా తెలిసి ఉంటే అయినవోలు పోలీస్ స్టేషన్ సంప్రదించగలరు. సెల్: 8712685244, 8712685030.....

## ఒకే దేశం ఒకే ఎన్నిక భారత ప్రజాస్వామ్యా అభివృద్ధికి సంకేతం



**చిట్యాల,మార్చి, 27(ప్రజాజ్యోతి):**
ఒకే దేశం ఒకే ఎన్నిక భారత ప్రజాస్వామ్యం అభివృద్ధికి సంకేతం అవుతుందని వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు అన్నారు. గురువారం బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన అనంతరం లింగంపల్లి ప్రసాద్ రావు మాట్లాడుతూ 1984 లో భారతీయ జనతా పార్టీ ఒకే ఎలక్షన్ ఒకే దేశం తోని ముందుకు తీసుకురావడం జరిగిందన్నారు. ఒకేసారి లోక్ సభ శాసనసభ ఎలక్షన్స్ జరపాలని 100 రోజుల్లోపు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినట్లయితే అభివృద్ధి పరంగా ఆర్థికంగా భారతదేశానికి ఆర్థికంగా ఉంటుందని తెలిపారు. ఒకే దేశం ఒకే ఎన్నిక పై అవగాహనతో ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత బిజెపి సైనికుని పై ఉన్నదని ఈ సందర్భంగా తెలిపారు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ పబ్బం కోసం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని వాటిని తిప్పి కొట్టి వివరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు బిజెపి సీనియర్ నాయకులు సుద్దాల వెంకట రాజ వీరు చెక్క నరసయ్య గజనాల రవీందర్ గుండ సురేష్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్ భూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జులు వివిధ మోర్చాల అధ్యక్షులు గోపగాని స్వామి అనుపమ మహేష్ సాదసదానందం సంపత్ రావుల రాకేష్ కెంసారపు ప్రభాకర్ బుర్రి తిరుపతి చింతల రాజేందర్ ర్యాకం శ్రావణ్ ఏ లేటిజయపాల్ ఉమ్మన వెని రాజు పాల్గొన్నారు.

## ప్రపంచ మహిళా అందాల పోటీలను రద్దు చేయాలని తాసిల్దార్ కు వినతి పత్రం

- పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకురాలు ఆగబోయిన నర్సక్క



**కొత్తగూడ మార్చి, 27(ప్రజాజ్యోతి):**
కొత్తగూడ మండల కేంద్రంలో పి ఓ డబ్ల్యు ప్రగతి శీల మహిళా సంఘంమండల కార్యవర్గం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగాప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు ఆగబోయిన నర్సక్క, చిన్నం లక్ష్మి లు మాట్లాడుతూ హైదరాబాద్ కేంద్రంగా జరగబోయే ప్రపంచ సుందరి పోటీలను నిర్వహించవద్దని తెలంగాణ ప్రతిష్టను మహిళలకు అవమానకరమైన, ప్రదర్శన వస్తువుగా సామ్రాజ్య వాద మార్కెట్కు ప్రయోజనాలు చేకూర్చే యీ పోటీలకు హైదరాబాద్ వేదిక కావడం సిగ్గుపడాల్సిన విషయం. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు మద్యం, మాదకద్రవ్యాల నియంత్రణ, మహిళల భద్రత, హింసలపై నిరోధానికి చర్యలు కూడా తీసుకోలేని ప్రభుత్వాలు, కుల దురహంకార హత్యలు, అప్పుల భారంతో కుటుంబాలకు కుటుంబాలే ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు, పసిపిల్లలపై అమానుష అత్యాచారాలు ,అస్తవ్యస్తంగా మారిన విద్యా వ్యవస్థ, ఆచార్యులు లేని విశ్వవిద్యాలయాలు, ఎండుతున్న పంట పొలాలు, రైతుల ఆత్మహత్యలు వంటి అనేక సమస్యల పరిష్కారానికి కనీస చర్యలు తీసుకోలేని ప్రభుత్వాలు ప్రజల దృష్టిని మళ్లించడానికి కార్పొరేట్ కంపెనీల లాభాల కొరకు మాత్రమే ఉపయోగపడే యీ ప్రపంచ సుందరి పోటీలకు కోట్లాది రూపాయలను వ్యయం చేయటం దుర్మార్గమైనదని స్త్రీల శరీరాలకు కొలతలు విధించి, నగ్న ప్రదర్శనలతో తమ సౌందర్య ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఉపయోగపడే ఈ అందాల పోటీలను నిర్వహించడం,దేశ ప్రతిష్టను దిగజార్చే చర్య. శ్రమ సామర్థ్యాలు, క్రీడా ప్రతిభలు ,సాంకేతిక, మేధో నైపుణ్యాలు, వృత్తి సామర్థ్యాలు పెంపొందే శిక్షణలు, ప్రదర్శనలు ఏర్పాటు చేయటం, ఆరోగ్యకరమైన పరిసరాలు, పని స్థలాల్లో భద్రత, విద్య, వైద్య సౌకర్యాలు, వ్యాయామం, గ్రంథ పఠనం వంటి అలవాట్లవైపు స్త్రీలను యువతి యువకులను ప్రోత్సహించి తగిన సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే!ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారం, శారీరక శ్రమ వల్లనే నిజమైన, శ్రమైక్య సౌందర్యం కలుగుతుంది తప్ప కృత్రిమ లోషన్లు, క్రీములు, ఫ్యాషన్ల పేరుతో వేసుకునే దుస్తుల వల్ల కాదనే విషయాన్ని పిల్లలకు నేర్పించాలి. నిరర్థక, అనుత్పాదక కార్యకలాపాల కొరకు ప్రజాధనాన్ని ఖర్చు పెట్టడం దేశాభివృద్ధికి ఆటంకం. సామ్రాజ్యవాద విస్తరణలో భాగంగా జరిగే యీ ప్రపంచ సుందరి పోటీలు వ్యాపార ఉత్పత్తులను అమ్ముకోవడానికి రూపొందించబడి, మిస్ వరల్డ్ కిరీటాన్ని ఎరగా చూపి, మొత్తం భారతీయ స్త్రీలను సౌందర్య సాధనాలకు వినియోగదారులుగా మార్చడమే యీ వేడుక వెనక వున్న కుట్రగా భావిస్తున్నాము. మహిళలను వినియోగ వస్తువుగా తయారుచేసే ప్రపంచ సుందరి పోటీలను రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## డా.రాంచంద్రునాయక్ కు మంత్రిగా అవకాశం కల్పించాలి

- మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్



**మరిపెడ,మార్చి, 27(ప్రజాజ్యోతి):**
లంబాడి సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.రాం చంద్రునాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలని మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్ కోరారు. గురువారం మరిఒంపెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో తమ లంబాడ సామాజిక వర్గానికి చోటు కల్పించాలని కోరుకుంటున్నావ న్నారు .రాష్ట్రంలో 32 లక్షల జనాభా ఉన్న లంబాడీలకు మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాల్సిందే,త్వరలో మంత్రి మండలి విస్తరణ జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మంత్రి కావడానికి అన్ అర్హతలు ఉన్నాయ న్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే 50 వేల పైచిలుకు మెజారిటీ తో గెలుపొంది రికార్డు సృష్టించిన నాయకుడు అన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటు పడుతూ ఆనతి కా లంలోనే నియోజక వర్గ ప్రజలతో పాటు జిల్లా ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. గడచిన బిఆర్ఎస్ పాలనలో మహబూబాబాద్ జిల్లా అన్నిరంగాల్లో ఎనుకబాటుకు గురైంది కావున సీఎం రేవంత్ రెడ్డి యువకుడైన ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కు మంత్రి పదవి ఇచ్చి ఈ ప్రాంత అభివృద్ధి కి అవకాశం కల్పిం చాలని ప్రభుత్వన్ని,పార్టీ అధిష్టానాన్ని కోరారు.

## జవహర్ నవోదయ కు ఎంపిక కావడం పట్ల హర్షం



**గణపురంమార్చి, 27 (ప్రజాజ్యోతి):**
గణపురం మండల కేంద్రానికి చెందిన ఇంజపెల్లి వర్షంత్ జవహర్ నవోదయ విద్యాలయం మామునూరు వరంగల్ లో .సీటు సాధించడం పట్ల ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. మండల కేంద్రానికి చెందిన ఇంజపెల్లి కిరణ్ సంజన,ల కుమారుడు ఇంజపెల్లి వర్షంత్ ఎంతో కష్టపడి చదివి సీటు సాధించాడని పాఠశాల కరస్పాండెంట్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ , యాదగిరి గౌడ్, పబ్బ శంకర్ గౌడ్, సుంకరి జగన్ రెడ్డిలు హర్షం వ్యక్తం చేస్తూ వర్షంత్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి



**పాలకుర్తి మార్చి, 27(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఇస్తామని అధికారంలోకి వచ్చి పూర్తిగా స్థాయిలో అమలు చేయా లేదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి సుమారుగా 16 నెలలు గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వకపోవడం. కొత్త పెన్షన్లు. ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వకపోవడం వల్ల ఒకే కుటుంబంలో ముగ్గురు కాపురాలు చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులకు రుణమాఫీ పూర్తిగా కాకపోవ డంతో రైతులు తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారని. స్థానిక సమస్యలైనటువంటి డ్రైనేజీ వ్యవస్థ. వేసవికాలంలో త్రాగునీటి ఇబ్బంది ఏర్పడిందని.రైతుల వరి పొలాలు ఎండిపోయాయని ఎండిన పంట పొలాల కు ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం అందించాలన్నారు. పాలకుర్తి చెన్నూరు రిజర్వా యర్ పనులను వెంటనే పూర్తి చేసి రైతుల పంట పొలాలకు నీరు అందించాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారులి. సిపిఎం మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, మూస్కు ఇంద్రారెడ్డి, నాయకులు నక్క రమేష్, వేల్పుల కొమురయ్య, సోమ నరసయ్య, ఒగ్గుల కొమురయ్య, ఎల్లయ్య, చెరి పెల్లి కొమురయ్య, ప్రవీణ్ లు పాల్గొన్నారు.

# కేటీపీపీ రీజినల్ అధ్యక్షుడిగా సముద్రాల రాజు

**-నూతన రీజనల్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**



**గణపురం మార్చి, 27 (ప్రజాజ్యోతి):** గణపురం మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం అధ్యక్షులు పి. మాధవరావు ఆధ్వర్యంలో రీజనల్ కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నికలో కేటీపీ రీజినల్ అధ్యక్షుడిగా సముద్రాల రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ జె రమేష్, కే రాజయ్య ,బి శంకర్ , సెక్రటరీగా సి హెచ్ అశోక్ అడిషనల్ సెక్రటరీగా జలపతిరావు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన రీజనల్ కమిటీని కేటీపీపీ చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ ,రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీధర్ ,రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం. ఐలేష్ లకు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీధర్ మాట్లాడుతూ... కేటీపీపీ లో నెలకొన్న సమస్యలను చీఫ్ ఇంజనీర్ దృష్టికి తీసుకెళ్లగా చీఫ్ ఇంజనీర్ నూతనంగా ఎన్నికైన రీజనల్ కమిటికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కట్ల సదయ్య , జిల్లా సెక్రటరీ మల్లేశం , రాష్ట్ర కార్యదర్శి ఉమాదేవి, నూతనంగా ఎన్నిక కాబడిన రీజనల్ కమిటీ అధ్యక్షులు సముద్రాల. రాజు,,రీజనల్ సెక్రటరీ అశోక్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల రమేష్,కోశాధికారిగా వేణుగోపాల్ రావు , కమిటీ సభ్యులు ఓ అండ్ ఎం ఆర్టీజన్,కార్మికులు పాల్గొన్నారు.

# పదవి విరమణ అనంతరం ప్రశాంత జీవితం గడపాలి

**-ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య**

**-ఘనంగా ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం తిప్పని కృష్ణమూర్తి పదవి విరమణ వేడుకలు**



**గణపురం,మార్చి, 27(ప్రజాజ్యోతి):** పదవి విరమణ అనంతరం ప్రతి ఒక్కరూ ప్రశాంత జీవితం గడపాలని ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య అన్నారు. గురువారం ధర్మరావుపేటలో ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన తిప్పని కృష్ణమూర్తి గౌడ్ పదవి విరమణ వేడుకలు మండల కేంద్రంలోని నలంద ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని ఆ వృత్తికి వన్నెతెచ్చిన వ్యక్తిగా కృష్ణమూర్తి నిలుస్తారని అన్నారు. ఇంతకాలం కష్టపడి పనిచేసిన ఆయన పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాక్షించారు. సమావేశం అనంతరం వివిధ ఉపాధ్యాయ, సంఘాల నేతలు, రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు గ్రామ ప్రముఖులు కృష్ణమూర్తి గౌడ్ ను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పదవి విరమణ కార్యక్రమంలో బాలాజీ రవి సభా కార్యక్రమాలు నిర్వహించగా భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి ప్రధాన కార్యదర్శి తిరుపతి ప్రాథమిక పాఠశాల గణపురం ప్రధానోపాధ్యాయులు దూలం కుమార్ స్వామి గౌడ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బోనాల రాజమౌళి రిటైర్డ్ డాక్టర్ శ్యాంసుందర్ మాజీ ఎంపిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్ డి టీఎఫ్ బాధ్యులు వీరయ్య జెడ్పిహెచ్ఎస్ జంగేడు పీజీహెచ్ఎం అశోక్ , మామిండ్ల మలికార్జున గౌడ్, ఇమ్మడి వెంకన్న, బంధుమిత్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాకతీయ పాఠశాలకు వన్నెతెచ్చిన పూర్వ విద్యార్థి

**- ఉద్యోగ కల్పనకు కాకతీయ పాఠశాల నిలయంగా మారింది**

**-విద్యార్థికి టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సియర్ ఉద్యోగం నియామకం**



**వర్ధన్నపేట,మార్చి, 27(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని కాకతీయ పాఠశాల ఎంతోమంది విద్యార్థులకు ఉద్యోగ కల్పనకు పుట్టినిల్లు అయింది. గ్రామంలోని విద్యార్థులు చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు టీఎస్ ఆర్ఎస్ ప్రవేశ పరీక్ష ద్వారా గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాలు మరియు ప్రైవేటు ఉద్యోగాల లో స్థిరపడ్డారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు మ్యాస్ పట్ల అధికంగా పట్టు సాధించారు. కాకతీయ స్కూల్ పాఠశాల ఉపాధ్యాయుల బోధనలతో ఈ స్థాయికి చేరుకోగల్గామని విద్యార్థులు అన్నారు. పాఠశాలలో గురువులతో విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఉపాధ్యాయులకు హృదయపూర్వక నమస్కారాలు కృతజ్ఞతలు తెలియజేశారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ లోని కాకతీయ పాఠశాలలో చదివిన సుంకరి హరీష్, తండ్రి. బాబు ఇటీవల టీఎస్ పి ఎస్ సి. ప్రకటించిన ఫలితాలలో టి పి బి ఓ, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సియర్ గా నియామకం అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గోడిశాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సమావేశం లో మాట్లాడుతూ. ప్రతి విద్యార్థి, విద్యార్థి దశలోనే ఇష్టంగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి విద్యకు మాత్రమే సాధ్యం అని తెలిపారు. మా పాఠశాల విద్యార్థి గా ఉన్నత స్థానానికి చేరుకోవటం మాకు చాలా గర్వకారణం. మా పాఠశాలలో నాలుగవ తరగతి వరకు చదివి టీఎస్ ఆర్ఎస్, ప్రవేశ పరీక్ష ద్వారా నాగార్జున సాగర్ లో సీటు సాధించడం జరిగింది. హరీష్ మాట్లా డుతూ... ఈ విధంగా ఎదగటానికి కాకతీయ పాఠశాల మరియు ఉపాధ్యాయుల ప్రోత్సాహమే నా ఎదుగుదలకు కారణం అన్నారు. అతనికి శాలువాతో ఘనంగా సన్మానం చేసి తెలిపారు. ఉపాధ్యాయులు పాఠశాల ప్రిన్సిపాల్ గోడిశాల శ్రీనివాసు లు, ఆబర్ల సాయిలు, మహేందర్, సమ్మెట సదాశివుడు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు...

# ఇది ప్రజా పాలన లేక పోలీస్ పాలన

**-సోమనపల్లి సర్పంచ్ ఉద్ధమారి మహేష్ యాదవ్**



**టేకుమట్ల మార్చి, 27(ప్రజాజ్యోతి):** ఇది ప్రజా పాలన లేకపోతే పోలీసుల పాలన అని మండల కేంద్రంలో సోమనపల్లి మాజీ సర్పంచ్ ఉద్ధమారి మహేష్ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ లోని అన్ని గ్రామాల మాజీ సర్పంచులు పోరాడుతున్న న్యాయ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మద్దతు తెలిపాల్సింది పోయి,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉద్యమాన్ని బైండోవర్ల పేరుతో నిర్బంధపు పాలన చేస్తున్న మాజీసర్పంచులకుటుంబాల అర్ధ నాధాలు, ఆత్మహత్యలు కనబడడంలేదని మండి పడ్డారు. గత 16 నెలల నుంచి సుమారుగా ఐదు, ఆరు సార్లు ప్రజా నిరసన లకు ఎలుపునిచ్చిన నుంచి అన్ని సందర్భంలోనూ పోలీ సుల తో ఉద్యమాన్ని అంచివేస్తూ మాజీ సర్పంచులకు బిల్లులు చెల్లించడంలో అలసత్వం చుపుతూ, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తీరును ఖండిస్తున్నామని అన్నారు బైండోవర్ అయిన వారు చదువు మధుర మహేందర్ రెడ్డి ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళా అభివృద్ధికి తొలి ప్రాధాన్యం

**కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి.**

**లిమహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది.**



**రాయపర్తి, మార్చి, 27(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళా అభివృద్ధికే తొలి ప్రాధాన్యతను ఇస్తున్నదని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం రాయపర్తి మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల స్థాయి మహిళా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మహిళ నాయకులను ఉద్దేశించి ప్రసంగించిన ఝాన్సీ రాజేందర్ రేడ్డి . ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళల సర్వతోముఖము గా అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందనీ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గెలుపులో మహిళలు ప్రముఖ పాత్ర పోషించారని,వాళ్లందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ మహిళా పక్షపాతిగా వ్యవహరిస్తుందని, మహిళలను సామాజిక ,రాజకీయంగా, చైతన్యవంతం చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఏ దేశంలో స్త్రీ ఆర్థికంగా రాజకీయ, సామాజిక స్వావ లంబన కలిగి ఉంటుందో ఆ దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని,మహిళలు ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని అభివృద్ధి పథంలో పయనించాలని కోరారు,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తుందని, అందుకు నిదర్శనమే మహాలక్ష్మి,గృహలక్ష్మి,ఇంకా ఎన్నో పథకాలు మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా రూపొందించినవి అని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు తమ ప్రతిభను చూపుతారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఝాన్సీ రెడ్డి వెంటమండల మహిళా అధ్యక్షురాలు ఊగ మునిత,మరియు వివిధ గ్రామాల గ్రామ పార్.

# పరామర్శ...

**-ముల్గురి శ్రీనివాస్ కుటుంబానికి బీజేపీ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది**

**-వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు టి.రాజేశ్వర్రావు**



**సంగెం,మార్చి, 27(ప్రజాజ్యోతి):**
బీజేపీ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మాజీ జిల్లా కార్యదర్శి మొల్గురి శ్రీనివాస్ సతీమణి పుష్ప ఇటీవల అనారోగ్య కారణాల వల్ల మృతి చెందిన విషయం తెలిసిందే..కాగా,వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే టి.రాజేశ్వరరావు గురువారం రోజున వారి స్వగృహానికి వెళ్లి శ్రీనివాస్ కుటుంబాన్ని వరంగల్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు దొంతి దేవేందర్ రెడ్డి తో కలిసి పరామర్శించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపి బీజేపీ పార్టీ ఎల్లప్పుడు శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు డి.చంద్రమౌళి,నాయకులు రాజమౌళి,లక్క శ్రీనివాస్,పరికి స్వామి,ములుగురి రవి,దాసరి కుమారస్వామి,పెండ్లి రమేష్,ముకుందం,తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళ గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ



**గణపురంమార్చి, 27(ప్రజాజ్యోతి):**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన బాలాజీ వినీషా సాయికిరణ్, దంపతుల కుమార్తె సాన్విక మొదటి పుట్టినరోజు సందర్భంగా గురువారం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన వినీషా సాయికిరణ్, దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## నర్సంపేట బార్ అసోసియేషన్ 2025 - 26 ఎన్నికలు

**జిల్లా కోర్టు సాధనకి కృషి నూతన అధ్యక్షులు కే. సంజయ్ కుమార్.**



**నర్సంపేట,మార్చి, 27(ప్రజాజ్యోతి):**
నర్సంపేట స్థానిక కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు 2025 - 2026 ఒక సంవత్సరాణికి గానుమొత్తం బార్ అసోసియేషన్ లో 39 ఓట్లు ఉండగా 35 మంది ఓట్లు వినియోగించుకున్నారు. అధ్యక్షగప్రత్యర్థి కొడిదేల సంజయ్ కుమార్ ప్రత్యర్థి (22) ఓట్లు రాగా,అధ్యక్షగప్రత్యర్థి,ఆర్ లక్ష్మీ నారాయణ (13) ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్షుడుప్రత్యర్థి: కొంగరీ రాజు(20) ఓట్లు రాగ, ఉపాధ్యక్షుడుప్రత్యర్థినారగోని రమేష్(15) ఓట్లు వచ్చాయి.ప్రధాన కార్యదర్శిప్రత్యర్థి:మోటూరి రవి (24) ఓట్లు పడ్డాయి.ప్రధాన కార్యదర్శిప్రత్యర్థి దొంతి సాంబయ్య(11) ఓట్లు వచ్చాయి.ఇట్టి ఎన్నికల్లో అధ్యక్షుడుగా కోడిదేల సంజయ్ కుమార్, ఉపాధ్యక్షుడుగా కొంగరి రాజు, ప్రధాన కార్యదర్శిగా మోటూరి రవి కోశాదికారిగా దాస్యం. రంగనాథస్వామి,సహాయ కార్యదర్శి కాంసాని అశోక్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు 1.బొడ్డుపెల్లి అజయ్, 2.లావుద్య తిరుమల్ చౌహాన్ 3.ఎం.ప్రభాకర్ 4.ఎం.ఎం కృష్ణ, ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు కొమ్ము రమేష్ యాదవ్,పుట్టపాక రవి ఒక ప్రకటన లో తెలిపారు. నూతన అధ్యక్షులు కే. సంజయ్ కుమార్ జిల్లా కోర్టు సాధనకోసం కృషి చేస్తాన ని తెలిపారు.

# 50 ఆకుల తునికాకు కట్టకు ఐదు రూపాయల మద్దతు ధర చెల్లించాలి

**- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్**



**కొత్తగూడ మార్చి, 27(ప్రజాజ్యోతి):**
వేసవి కాలంలో ప్రభుత్వం చేపడుతున్న తునికాకు సేకరణలో 50 ఆకుల కట్టకు ఐదు రూపాయలు చెల్లించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ (ఎంఎల్) కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల కమిటీ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కొత్తగూడ తహసిల్దార్ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తపెల్లి రవి మాట్లాడుతూ మరో పంట లాగా ప్రతి సంవత్సరం తునికాకు సేకరణ జరుగుతూ ఉంటుందని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు ఎక్కువగా తునికాకు సేకరణ పై ఆధారపడి జీవిస్తుంటారని వేసవికాలంలో ఎండను సైతం లెక్కచేయకుండా పడుతున్న కష్టానికి అనుగుణంగా 50 ఆకుల కట్టకు ఐదు రూపాయలు ప్రభుత్వం చెల్లించాలని అన్నారు. ఎండనకా, రాళ్లు, రప్పలు, గుట్టలు ఎక్కుతూ ఎంతో కష్టపడుతూ తునికాకు సేకరించడం జరుగుతుందని, అదేవిధంగా అడవి జంతువుల పాముల బారిన పడి అనేకమంది చనిపోవడం గతంలో జరిగిందని, ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం కూడా ఎలాంటి ప్రమాదానికి గురై మరణించిన వారి కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, అదేవిధంగా ప్రమాదవశాత్తు గాయాలు, దెబ్బలు తరిగిన వారికి రెండు లక్షల రూపాయలు ప్రభుత్వమే నేరుగా చెల్లించి వైద్యం అందించాలని తునికాకు సేకరణలో ప్రజలకు ప్రమాద బీమా కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. తునికాకు కల్లాలలో ఇతరత్రా పనులు చేస్తున్న వారికి గతంలో ఇచ్చిన డబ్బులకంటే 20% పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల కమిటీ కార్యదర్శి పూనెం ప్రభాకరన్న, సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు, నాయకులు కంగాల పాపన్న, కుర్సం రంగన్న, సువర్ణపాక నాగేశ్వరరావు, చిద్రబోయిన పాపన్న, గోగ్గేల లక్ష్మణ్ రవి పాల్గొన్నారు..

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**-ఎస్ఐ సురేష్**

**-సైబర్ నేరగాళ్లు కాజేసిన డబ్బు రికవరీ.**

**-1930కి డయల్ చేయడంతో డబ్బు తిరిగొచ్చేలా చేసిన పోలీసులు**



**నర్సింహులపేట మార్చి, 27(ప్రజాజ్యోతి):**
నర్సింహులపేట మండలానికి చెందిన ఎస్బిఐ మినీ బ్యాంక్ నిర్వాహకుడు గుగులోతు రమేష్ నుంచి సైబర్ నేరగాళ్లు కాజేసిన డబ్బు రూ. 80 వేలు పోలీసులు రికవరీ చేపించిన ఎస్ఐ సురేష్. బాధితుడు సైబర్ నేరస్థల వల్ల మోసపోయిన నని తెలిసిన వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930, పోలీసులకు ఫిర్యాదు చేయగా వెంటనే దర్యాప్తు ప్రారంభించిన సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్ నేరగాళ్ల ఖాతాలను స్తంభింపజేసి సాంకేతిక ఆధారాల ద్వారా సైబర్ నేరస్థుల డబ్బును ఏ ఖాతాలకు మళ్లించారో గుర్తించి ఆ ఖాతాలను ఫ్రీజ్ చేయడం జరిగింది. లీగల్ ప్రొసీడింగ్స్ పూర్తి చేసి నగదును బాధితుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. సైబర్ మోసాలు ఈ ఆధునిక సమాజంలో రోజురోజుకీ పెరిగిపోతు ఒడడంతో ఇన్నాళ్లు ఇలాంటి వారిని గుర్తించడం కఠినంగానే ఉండేది కానీ పోలీసులు కొత్త పంథాలను ఎంచుకోవడంతో ఇలాంటి దాడులకు పాల్పడేవారిని వెంటనే గుర్తించి వారి నుంచి సొమ్మును దాదాపుగా రికవరీ చేయడం సులభతరం అవుతుంది. మండల కేంద్రంలో రమేష్ అనే వ్యక్తి మూడు నెలల క్రితం సైబర్ నేరగాళ్లు మాటలు నమ్మి 80 వెలు రూపాయలు డబ్బులు మోసపోయానని తెలుసుకున్న ఆ వ్యక్తి వెంటనే దీనిపై నర్సింహులపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని ముందుగా నిందితుల బ్యాంక్ ఖాతాలను నిలుపుదల చేయించారు. బాధితుడు పోగొట్టుకున్న డబ్బు వివరాలు తెలుసుకొని అతనికి అందేలా చేశారు. పోగుట్టుకున్న డబ్బును రికవరీ చేసి అప్పగించిన పోలీసులకు ఎస్బిఐ మినీ బ్యాంక్ నిర్వాహకుడు గుగులోతు రమేష్ పోలీస్ స్టేషన్కు వచ్చి ఎస్ఐ సురేష్ కి కృతజ్ఞతలు తెలిపాడు. పోగొట్టుకున్న డబ్బును సకాలంలో ఫిర్యాదు చేయడం వల్ల బాధితులు వారి ఖాతాలో డబ్బులు పోగొట్టుకున్నట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే 1930కి డయల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ముఖ్యంగా ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి వారు పంపిన లింకులు తెరచి మోసాలకు గురవుతున్నారన్నారని అన్నారు.ప్రజలు సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మాలోత్ సురేష్ సూచించారు.

# నవోదయ పరీక్ష ఫలితాల్లో శాంతినికేతన్ విద్యార్థిని ప్రతిభ



**టేకుమట్ల మార్చి, 27(ప్రజాజ్యోతి):**
ప్రభుత్వంమంగళవారం విడుదల చేసిన నవోదయ పరీక్షా ఫలితాల్లో టేకుమట్ల మండల కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థి బి.సహస్ర అత్యంత ప్రతిభ కనబరిచి నవోదయ సీటు సాధించారు.ఇదే పాఠశాల నుండి గత ఐదు సంవత్సరాల నుండి వరుసగా విద్యార్థులునవోదయలో సీటు సాధించారు. ప్రతి సంవత్సరం గురుకులాలలో మరియు సైనిక్ పాఠశాలలో కూడా సీట్లు సాధించడం విశేషం పట్టణ ప్రాంతాలకు దీటుగా గ్రామీణ ప్రాంతంలో ఉన్న శాంతినికేతన్ పాఠశాల నుండి గత 25 సంవత్సరాలుగా వందల మంది విద్యార్థులను ఒకవైపు గురుకుల పాఠశాల మరోవైపు సైనిక్ నవోదయ పాఠశాలల్లో సీటు సాధించే విధంగా కృషి చేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని మండలప్రజలుఅభినందించారు. స్థానిక ఎస్సై సుధాకర్ ను స్కూల్ యజమాన్యం ఆహ్వానించినారు వారు సీటు సాధించిన విద్యార్థి బి.సహస్ర ను శాలువాతో సన్మానిం చారు.అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ భవిష్యత్తులో బాగాచదివి ఉన్నత శిఖరాలకుచేరుకోవాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మియాపూర్ హరీష్ కుమార్, ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై చెట్లకు నీళ్లు కొడుతున్నటాంకర్ ను ఢీ కొట్టిన లారీ వ్యక్తి మృతి




**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి,మార్చి, 27(ప్రజాజ్యోతి):**
రోడ్డు డివైడర్ మధ్యలో ఉన్న చెట్లకు నీరు పడుతుండగా అతివేగంగా లారీ వచ్చి ఢీకొనడంతో వ్యక్తి మృతి చెంది మరొకరికి గాయాలైన ఘటన ఘనపూర్ మండలంలోని చాగల్ గ్రామంలో జరిగింది. ఘన్పూర్ ఎస్ హెచ్ ఓ తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాఘవపూర్ గ్రామానికి చెందిన బండ హరీష్ (28),చాగల్ గ్రామంలోని శ్రీధర్ వైన్స్ దగ్గరలో ఎన్ హెచ్ 163 రోడ్డుపై వాటర్ ట్యాంకర్ తో డివైడర్ మధ్యలో గల చెట్లకు నీళ్లు పట్టుచుండగా జనగామ నుండి హనుమకొండ వైపు అతివేగంతో అజాగ్రత్తగా లారీని నడిపిన డ్రైవర్ సిద్ధగోని స్వామి (45), హరీష్ ను ఢీకొట్టగా హరీష్ కు తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు. టాంకర్ నడుపుతున్న డ్రైవర్ రమేష్ కు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ముతుల తండ్రి బండ స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

# ఒకేదేశం ఒకేఎన్నిక - దేశాభివృద్ధికి దోహదం చేస్తుంది

**-బిజెపి జిల్లా కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి**



**టేకుమట్ల మార్చి, 27 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు దేశెట్టి గోపాల్ అధ్యక్షతన నిర్వహించిన వన్ నేషన్ – వన్ఎలక్షన్ అవగాహన సదస్సుకి ముఖ్యఅతిథిగా జిల్లా కన్వీనర్ బిజెపి భూపాలపల్లిని యోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి హాజరై కార్యకర్తలకు ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల కలిగే ప్రయోజనాల గురించి పార్టీ కార్యకర్తలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో ఒకేసారి ఎన్నికల నిర్వహణ ధ్యేయంగా మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ అధ్యక్షతన కమిటీ వేసి వారి సిఫార్సుల మేరకు దేశంలో ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సుముఖంగా ఉందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక వలన కలిగే ముఖ్యమైన ప్రయోజనం అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి ఎన్నికల నిర్వహణకు అవుతున్న ఖర్చులో వేల కోట్ల ప్రజాధనం ఆదా అవుతుందని ఆ నిధులను ప్రజా సంక్షేమం కోసం వెచ్చించవచ్చు. అలాగే ప్రజా సంక్షేమం పై దృష్టి సారించాల్సిన ప్రజా ప్రతినిధుల సమయం తరుచుగా జరిగే ఎన్నికల వల్ల వృధా అవుతూ ప్రజా సంక్షేమమానికి విఘాతం కలుగుతుంది. ఎన్నికల వల్ల వచ్చే ఎన్నికల కోడ్ వల్ల కూడా సంక్షేమ పథకాలకు అంతరాయం కలగడం వల్ల ప్రత్యక్షంగా ప్రజల పై ప్రభావంపడుతుంది. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములాయే సిబ్బంది భద్రతా బలగాల వల్ల వారి పనిచేసే విద్యా శాఖ శాంతిభద్రతలు కూడా ప్రభావితమయ్యే అవకాశం ఉంటుందని, ఒకేసారి ఎన్నికల నిర్వహణ వల్ల ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ విభాగాల సిబ్బంది వారి సమయాన్ని ఎక్కువ కాలం ప్రజా సమస్యల పై సంక్షేమం పై వెచ్చించే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రయోజనాలన్నీ వివరిస్తూ ఒకే దేశం ఒకే ఎన్నిక పై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తల ను ఆదేశించారు. మండల ప్రధాన కార్యదర్శులు బండారి సమ్మయ్య, గుర్రపు నాగరాజు, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రాంచందర్ రావు, కూర సురేందర్ రెడ్డి, బిక్కినేని సంపత్ రావు, గుండెబోయిన తిరుపతి ,తక్కళ్లపల్లి రామారావు, బట్టల మొగిలి, నంసాని రమేష్, అంకళ్ళ స్వామి కిషన్ రావు, అమీర్సెట్టి రమేష్, దేశెట్టి లక్ష్మయ్య, పంజాల కుమార్, డాక్టర్ రాజయ్య, ఉడుత రామచందర్, మహేందర్, శ్రీపతి శివ, అనిల్, రామ్మోహన్ రావు తదితరుల తదితరులుపాల్గొన్నారు.

# తొర్రూర్ పట్టణంలో యదేచ్ఛగా అక్రమ వెంచర్లు

**-చర్యలు చేపట్టని కమిషనర్**

**తొర్రూరు మార్చి, 27(ప్రజాజ్యోతి):** తొర్రూర్ పట్టణ కేంద్రంలో అక్రమ వెంచర్లు గత కొంతకాలంగా రియాల్టర్లు ఏదేచగా వెంచర్ల నిర్మించి ప్లాట్లను అమ్మకాలు చేస్తున్నారు. ఈ అక్రమ వెంచర్లకు అనుమతులు లేకున్నా, ప్లాట్లు చేసి అమ్మకాలు జరుపు కోవడం జరిగింది. గురువారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని సర్వీనగర్ ప్రాంతంలో ఎలాంటి నోటీసులు లేకుండా పట్టాభూమికి సంబంధించిన రైతులు వారి భూమిలో గోడను నిర్మించుకోగా కమిషనర్ కూల్చిన ఘటన జరిగింది. దాని వెనుక భాగంలో ఉన్న సర్వే నెంబరు 60, 62 లో ఓ రియాల్టర్ కు సంబంధించిన అక్రమ వెంచర్ను గుర్తించిన కమిషనర్ వెంచర్ పై చర్యలు తీసుకోకుండా అందులో రెండు మూడు రాళ్లు మాత్రమే తొలగించి, కొత్త నాటకానికి కమిషనర్ తెర లేపడంతో పట్టణంలో చర్చనీయాంశంగా, మారింది. ఆ అక్రమ వెంచర్లో పూర్తిగా రాళ్లు తొలగించకుండా రియాల్టారుకు కొమ్ము కాయడంతో పాటు.. రైతులకు సంబంధించిన భూమిలో వారు నిర్మించుకున్న గోడను కమిషనర్ తొలగించినతీరుపై పలు అనుమానాలకు తావి స్తోంది. ఈ రియాల్టర్, కమిషనర్ ను సైతం బుట్టలో వేసుకున్నాడని వదంతులు వినిపిస్తున్నాయి. రియా ల్టర్ల రీల్ దందాకు, కమిషనర్ కథానాయకుడిగా కనిపించడం విశేషం. ఒక అక్రమ వెంచర్లు వేసే రియాల్టర్ ఫోన్ చేసి కంప్లైంట్ చేస్తే రైతులకు సంబంధించిన గోడను కూల్చివేయడం కమిషనర్ కు సరికాదని రైతులు, పట్టణ ప్రజలు వాపోతున్నారు. అక్రమ వెంచర్ల దందాకు అధికారు లు కొమ్ముకాస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని.. ఇలాంటి రియాల్టర్ల నయా దందాకు కమిష నర్ సహకరిం చడం పై జిల్లా కలెక్టర్ స్పందించి రియాల్టర్ల అక్రమ వెంచర్ల వ్యవహారంపై వారికి కొమ్ముకాస్తున్న కమిష నర్ పై, విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకొని ప్లాట్ల కొనుగోలుదారులకు న్యా యం చేయాలనిస్థానికులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ ప్రజాప్రభుత్వానికి బంజారులు రుణపడి ఉంటారు..

**-ఆర్ సి సి కాన్సెప్ట్ ఫౌండర్ చైర్మన్ రేవంత్ రాథోడ్, బంజారా యువ నాయకులు బోడ హరి నాయక్**





**సంగెం, గీసుగొండ, మార్చి, 27(ప్రజాజ్యోతి):** బంజారా ప్రజల గోర్ బోలి బాషను 8వ షెడ్యూల్లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన కాంగ్రెస్ ప్రజాప్రభుత్వానికి ఆర్ సి సి కాన్సెప్ట్ ఫౌండర్ చైర్మన్ రేవంత్ రాథోడ్, బంజారా యువ నాయకులు బోడ హరి నాయక్, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షలకు పైగా లంబాడా జనాభా ఉందని, వీరందరూ గోర్బోలి భాష మాట్లాడుతున్నారని అన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, దేశంలోని ఇతర ప్రాంతాల్లోని బంజారాలు కూడా గోర్ బోలి భాషలో మాట్లాడుతున్నారని అన్నారు. గిరిజనుల్లో లంబాడాలకు ప్రత్యేకమైన గుర్తింపు, భాష, సంస్కృతి, సంప్రదాయాలున్నాయని, నేటికీ వారు వాటిని కాపాడుకుంటున్నారని అన్నారు. లంబాడా ప్రజల ఆత్మగౌరవంతో పాటు తమ ఉనికిని కాపాడుకునేందుకు చేసే ప్రయత్నాలను ప్రభుత్వం గౌరవిస్తోందని, వాళ్ల ప్రత్యేక సంస్కృతి సంప్రదాయాలను మరియు భాషను మరింత బలోపేతం చేసేలా కృషి చేస్తుందని అన్నారు. అందులో భాగంగా వారు మాట్లాడే భాషను పరిరక్షించేందుకు, ఆ భాషను ప్రచారం చేయటంతోపాటు లంబాడ భాషాభివృద్ధికి దోహదం చేయాలని లంబాడాలు మాట్లాడే గోర్ బోలి భాషాభివృద్ధిపై పరిశోధనలు జరగాల్సి ఉందని అన్నారు. గోర్బోలి భాష తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనే కాకుండా రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, తమిళనాడు, పశ్చిమబెంగాల్ వంటి ఇతర రాష్ట్రాలలో నివసిస్తున్న బంజారాలకు మాతృభాష అని తెలిపారు. ఇంత గొప్ప చరిత్ర, విస్తారమైన మౌఖిక సాహిత్యమున్న గోర్ బోలి భాషను లిఖిత రూపంలో ప్రచురించాల్సిన అవసరముందని, ఈ భాషను భద్రపరిచి డాక్యుమెంట్లు, రికార్డుల రూపంలో భావి తరాలకు అందించాల్సి ఉందని అన్నారు. భవిష్యత్తులో గోర్ బోలి భాష అంతరించిపోకుండా రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అందుకే, రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో గోర్ బోలి భాషను చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఈ సభతీర్మానం చేస్తోందని తెలిపారు. మా బంజారా ప్రజల గోర్ బోలిలి బాషను 8వ షెడ్యూల్లో చేర్చాలని అసెంబ్లీ లో తీర్మానం చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు.

## అక్రమ వెంచర్ నిర్వాహకులకు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటాం

**-తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్**



ఈ అంశంపై విలేకరులు చరవాణి ద్వారా మున్సిపల్ కమిషనర్ ను వివరణ కోరగాసర్వినగర్ అక్రమ వెంచర్లకు ఎవరికి ఎలాంటి అనుమతులు లేవని, రైతులు నిర్మించుకున్న గోడకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, పక్కనే ఉన్న రియాల్టర్ అక్రమ వెంచర్ పై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించగా.. వెంచర్ నిర్వాహకునికి రేపు నోటీసులు ఇచ్చి రాళ్లను పూర్తిగా తొలగించి తగు చర్యలు తీసుకుంటామని చెప్పడం కోసమేరుపు..

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టును ఖండిస్తున్నాం

**-అరెస్టు చేసినంత మాత్రాన తిరుగుబాటు ఆగదు: సిందే రామోజీ**



**కొడకండ్ల రూరల్, మార్చి, 27(ప్రజాజ్యోతి):** పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న మాజీ సర్పంచులను కొడకండ్ల మండల మాజీ సర్పంచులను స్థానిక పోలీసులు గురువారం ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ క్రమంలో పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న మాజీ సర్పంచులను ముందస్తు అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదన్నారు. అక్రమ అరెస్ట్‌లకు భయపడేది లేదన్నారు. ముందస్తు అరెస్టైన వారిలో పెద్దబాయ్ తండా మాజీ సర్పంచ్ సునీత – రమేష్ నాయక్, రంగాపురం మాజీ సర్పంచ్ సైదులు ఉన్నారు.

**మాజీ సర్పంచ్ ల అరెస్టును ఖండిస్తున్నాం - సిందె రామోజీ రావు**

మాజీ సర్పంచ్ లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం హీనమైన చర్య అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ అన్నారు. మాజీ ప్రజా ప్రతినిధులను అగౌరవపరిచి నోరు నొక్కే ప్రయత్నం చెయ్యడం కాంగ్రెస్ పార్టీ కి సిఎం రేవంత్ రెడ్డి కి మంచిది కాదని ద్వజమెత్తారు. అప్పులు తెచ్చి గ్రామపంచాయతీ అభివృద్ధి చేస్తే ఇప్పటి వరకు పెండింగ్ బిల్లులకు విడుదల చెయ్యకుండా ,తమ బాధలను చెప్పుకొనియ్యకుండ అరెస్టు చెయ్యడం రేవంత్ కి వైఫల్యానికి కారణమని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో బంధించిన మాజీ సర్పంచ్లకు వెంటనే క్షమాపణలు చెప్పి విడుదల చెయ్యాలని రామోజీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామోజీ తో పాటు జిసిసి మాజీ చైర్మన్ ధరావత్ గాంధీ నాయక్, మాజీ ఎంపీపీ జ్యోతి నాయక్, గిర్ని తండ మాజీ సర్పంచ్ రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి గృహప్రవేశానికి పాల్గొన్నమాజీ మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి మార్చి, 27(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని నూతన గృహప్రవేశానికి పుట్టినరోజు వేడుకలకు గురువారం పాల్గొన్న మాజీ మంత్రి దయాకర్ రావు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గ, కార్యకర్తల అభివృద్ధికి మీకు అందుబాటులో ఉండి మీ కష్టాల్లో పాలుపంచుకుంటు కుటుంబ సభ్యులుగా ఉంటా అన్నారు. మీ కష్టాలకు తోడుగా ఉంటూ మీ అభివృద్ధికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి నవీన్, మాచర్ల ఎల్లయ్య, కమ్మగాని నాగన్న, జిల్లా, మండల, కుటుంబ సభ్యులు ముద్దరవేణి శాంతోష్ నర్సయ్య, ఉమ, స్వాతి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గణపురం అంగడి వేలం

**గణపురం,మార్చి, 27(ప్రజాజ్యోతి):**
నేడు శుక్రవారం గణపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో అంగడివేలాన్ని నిర్వహించనున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల. విజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే అంగడిని 2025 -26 సంవత్సరానికి గాను వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలవారు వేలంలో పాల్గొనాలని కోరారు. వేలంలో పాల్గొనడానికి రెండు లక్షల రూపాయలు మొదట డిపాజిట్గా గ్రామ పంచాయతీకి చెల్లించి రసీదు తీసుకోవాలని తెలిపారు.

# ఘనంగా ఆదివాసీ ఉద్యమ కెరటం కుంజ రామన్న 20 వ వర్ధంతి



**కొత్తగూడ మార్చి, 27 (ప్రజాజ్యోతి):**
కొత్తగూడ మండలం మోకాళ్ళపల్లి గ్రామం లో కుంజసూర్య కూసుమం జలి, ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఆదివాసీ లీబారేషన్ టైగర్ వ్యవస్థాప కులు కుంజ రాము అలియాస్ రామన్న 20వ వర్ధంతి ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి అరుణోద య సాంస్కృతిక రాష్ట్ర కార్యదర్శి విమలక్క ముఖ్య అతిథిగా వచ్చి నాటి జనశక్తి సాయుధ పోరాటంలో పనిచేసిన రామన్న మావో ఆలోచన విధానం తో ఏజెన్సీ ప్రాంతంలో జీవిస్తున్న బడుగు బలహీన వర్గాల కోసం ఎంతగానో కృషి చేశాడు భూమి భుక్తి విముక్తి కోసం నాడు సాయుధ పోరాటం ద్వారా పోడు భూములను కొట్టించి వెన్నంటే ఉండి తారతమ్యం లేకుండా పేద ప్రజలకు సమానంగా పంచిన చరిత్ర రామన్నదీ. వెనుకబడ్డ ఆదివాసి ప్రజల కోసం స్వయం ప్రతిపత్తిగా వెనుకబడ్డ ఆదివాసి ప్రజ లు జీవించాలని ఆదివాసి లీబరేషన్ టైగర్ స్థాపించి ప్రజా ఉద్యమంలో అసువులు కంబాలపల్లి అడవుల్లో అసు వులు బాసరు. గత ఉద్యమ స్మృతులను నెమరు వేసుకుంటూ విమలక్క ఉద్యమ గీతాలను ఆలపించారు. అమరుడు కుంజ రాము ఉద్యమ సహచరిణి అయిన మంత్రి సీతక్క భ ర్త 20 వ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క, ఆరుణోదయ సాంస్కృతిక సారధి విమలక్క తుడం దెబ్బ రాష్ట్ర ఆధ్యక్షుడు వట్టం ఉపేందర్ వివిధ సంఘాల నాయకులు తోని కుంజ రాము స్థూపనికి పూలమాల వేసి ఘన ంగా నివాళులు ఆర్పించిన మంత్రి సీత క్క, విమలక్క..కుంజ రాము వర్ధంతి సందర్భంగా పాటల సిడిని అవిష్క రించిన మంత్రి సీతక్క, విమలక్క.. స్వర్గీ య కుంజ రాము పై విమలక్క పాడిన పాటలు ఎంతో ఆకట్టుకున్నాయి. స్టేజీ



పై మంత్రి సీతక్క, విమలక్క ఆలింగనం చేసుకున్న తర్వాత కుంజ రాము ని తలుచుకుంటూ ఏడ్చిన మంత్రి సీతక్క, విమలక్క కుంజ రాము అశయులను సాదిస్తాం. అమరహై కుంజ రాము అంటూ నినాదాలు చేసిన తోటి విప్లవ కారులు... ఈ కార్యక్రమనికి నాటి ఉద్యమకారులు ఆదివాసి తుడుం దెబ్బ నాయకులు అన్ని గ్రామాల నుండి భారీగా జనతరలివచ్చారు.